**బహిరంగ**
మలవిసర్జనను ఇకనైనా ఆపండి

తోటిపురుషులు, నిజమైన బాధ్యత తీసుకునేందుకు ఇష్టపడే వ్యక్తులకు రవి అందిస్తున్న సందేశం

- ప్రతీ ఒక్కరూ మరుగుదొడ్డి ఉపయోగించేలా చూడాలి
- చక్కటి గాలి వెలుతురు వచ్చేలా మరుగుదొడ్డి కట్టడమే కాదు దాన్ని క్రమంగా శుభ్రపరిచి ఉపయోగించుకునేలా చూడాలి

## తన కుటుంబాన్ని, తన గ్రామాన్ని ఎలా సంరక్షించుకోవాలో ఓ నిజమైన పురుషుడికి చక్కగాతెలుసు మరుగుదొడ్డి ఉపయోగించిన ప్రతీసారి దిగువ తెలిపిన పనులు చేయాలి.

1. మలం అంటుకోకుండా ముందుగానే మరుగుదొడ్డి కుండిపై కొంచెం నీళ్ల పోయండి.



2. కుండిపై ఉన్న మెట్ల మీద మీ పాదాలు మోపండి.



3. మీ పని అయిన తర్వాత కుండిలో మలం ఏమి లేకుండా నీళ్ల బాగా పోయండి.



4. సబ్బుతో మీ చేతులు శుభ్రంగా కడుక్కోండి.



### త్రాగే నీరు తెచ్చుకొని, నిల్వ చేసి వాడుకునే విధానం

**చేయకూడనివి**



అపరిశుభ్ర ప్రదేశాల నుంచి నీళ్ల తీసుకోవద్దు



నీటి పాత్రలను మూతల్లేకుండా, అపరిశుభ్రమైన చోట్ల ఉంచకండి.



నీళ్ల కుండలో వేళ్ళు ముంచకండి

**చేయాల్సినవి**



నీళ్ల పట్టడానికి ముందు బిందెను శుభ్రంగా కడగండి



నీటి పాత్రలపై ఎప్పుడూ మూతలు పెట్టండి



నీటి పాత్రలను శుభ్రంగా ఉండే ఎత్తైన చోటు ఉంచండి

ఈ పనులు చేయడానికి ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోండి



వంట చేయడానికి ముందు



శిశువుకు పాలిచ్చే ముందు



తినడానికి ముందు

ఈ పనులు చేసిన తర్వాత సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోండి



మరుగుదొడ్డికి వెళ్లివచ్చిన తర్వాత



శిశువు మలం శుభ్రం చేసిన తర్వాత



చెత్తపారేసిన తర్వాత, శిశువుల మలం తొలగించిన తర్వాత





స్వచ్ఛ భారత్
ఒక అడుగు స్వచ్ఛత కోసం

unicef




## మార్పు కథ

గూడూరు గ్రామంలోని ప్రతీ ఇంట్లోనూ ఇప్పుడు మరుగుదొడ్డి ఉంది. బహిరంగ మలవిసర్జన రహిత ప్రాంతమని ఆ గ్రామాన్ని ప్రభుత్వం ప్రకటించింది.

ఎవరో చేస్తారు,
మీ కుటుంబం భరిస్తుంది
బహిరంగ మలవిసర్జనను ఇకనైనా ఆపండి

గుడిసెలు, ఎర్రటి పెంకుటిళ్లు, చుట్టు వరిపొలాలు, తాటిచెట్లు, స్వచ్ఛమైన గాలితో కూడిన గ్రామం గూడూరు.

కొద్ది కాలం క్రితం వరకు అక్కడి మహిళలు మరుగుదొడ్డికి వెళ్లేందుకు చీకటి పడేంత వరకు వేచి చూసేవారు. ఆ తర్వాత భయం భయంగా పొలాల్లోకి వెళ్లేవారు.

"అలా ఊరి బయట పొలాల్లోకి వెళ్లడం నాకు చాలా సిగ్గుగా అనిపించేది, అలాంటి పరిస్థితి నాకు కూడా వస్తే ఎలా ఆలోచించేదాన్ని" అంటున్నారు 25 ఏళ్ల లత.

రెండేళ్ల క్రితం లతకు పెళ్లైంది. మహిళా స్వయం సహాయక బృందంలో ఆమె సభ్యురాలిగా చేరింది. ఆమె భర్త, 28 ఏళ్ల రవి గ్రామంలోని యువజన సంఘంలో చేరాడు. ప్రతీ వారం జరిగే సమావేశాల్లో వాళ్లంతా పరిశుభ్రత, సూక్ష్మ రుణాలు, మురుగునీటి తొలగింపు వంటి విభిన్నమైన అంశాలను చర్చించేవారు.



ఈ చర్చల్లో పాల్గొన్న రవి మరుగుదొడ్డి నిర్మించాలని నిర్ణయించుకున్నాడు. పొలాల్లోకి వెళ్లి మహిళలు ఎంత ఇబ్బంది పడుతున్నారో అతను గ్రహించాడు.

మరుగుదొడ్డి నిర్మించిన చిన్న గది ముందు ఉన్న రవి, రెండు గుంటల మరుగుదొడ్డి (లీచ్ పిట్ టాయిలెట్) కట్టేందుకు పనివాళ్లకు ఎలా సాయపడ్డాడో వివరించాడు. ఈ మరుగుదొడ్ల నిర్మాణానికి స్థానిక ప్రభుత్వం కూడా ప్రోత్సాహాన్ని అందిస్తుంది. వీటి నిర్మాణం చాలా సులభం, ఖర్చు కూడా తక్కువే.

"మేము రెండు గోతులు తవ్వి వాటికి రాతి వరుస కట్టాం. మలమంతా పైపుల ద్వారా ఓ గోతిలోకి వెళ్తుంది. అది నిండిన తర్వాత రవి ఆ పైపును మరో గోతికి అమర్చుతాడు. మరుగుదొడ్డే కాదు రవి వంట గది స్నానాలు మురికి నీటి కోసం ఇంకుడు గుంత కూడా కట్టాడు.

గ్రామంలో మురుగు నీటి నిర్మాణాలన్నింటికీ మూతలుండాలని గ్రామంలోని యువజన సంఘం ద్వారా రవి ఇతర సభ్యులంతా గ్రామస్తులందరినీ ఒప్పించారు.

"ఇప్పుడు జీవితం చాలా బాగుంది. మేము రోగాల బారిన పడటం లేదు. మా గ్రామంలో అనారోగ్యం బారిన పడుతున్న వారి సంఖ్య బాగా తగ్గిపోవడంతో ఇక్కడున్న ఇద్దరు వైద్యులను వేరే గ్రామానికి పంపించారు."